# రైల్వే భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సహకారం కోసం పిలుపునిచ్చిన యుఐసి వరల్డ్ సెక్యూరిటీ కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) మరియు ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ (యుఐసి) సంయుక్తంగా నిర్వహించిన 18వ యుఐసి ప్రపంచ భద్రతా కాంగ్రెస్ జైపూర్‌లో రెండవ రోజు కొనసాగింది. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ రైల్వే భద్రతా సాధనాలు మరియు అభ్యాసాలను అన్వేషించడంపై కార్యక్రమం దృష్టి సారించింది. భారతదేశంలో మూడవసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రైల్వే రంగంలో ప్రస్తుత భద్రతా సవాళ్లను చర్చించడానికి మరియు వినూత్న పరిష్కారాలపై చర్చించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ భద్రతా నిపుణులు, విధాన రూపకర్తలు మరియు పరిశ్రమల ప్రముఖులు పాల్గొన్నారు.

ఉదయం సెషన్‌లో ఉత్తర అమెరికా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, యూరప్ మరియు భారతదేశంలోని ఉత్తమ రైల్వే భద్రతా సాధనాలు మరియు అభ్యాసాలపై ప్రదర్శనలు ఉన్నాయి. రైళ్లు మరియు స్టేషన్‌లలో భద్రతను మెరుగుపరచడానికి వివిధ దేశాలు సాంకేతికత, ఆవిష్కరణలు మరియు అనుకూలీకరించిన ప్రక్రియలను ఎలా ఉపయోగించు కుంటున్నాయో ఈ ప్రదర్శనలు హైలైట్ చేశాయి.

వివిధ ప్రాంతాలు అనుసరిస్తున్న కార్యక్రమాల్లో ఇతివృత్తం ఏంటంటే.. రైల్వే స్టేషన్‌ను కేవలం ప్రయాణీకుల ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్‌గానే కాకుండా సామాజిక, పౌర మరియు ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ఉక్రేనియన్ శరణార్థుల సంక్షోభాలను ఎదుర్కోవడానికి అభివృద్ధి చేసిన పరిష్కారాలపై పోలిష్ డెలిగేట్, మిస్ మాగ్డలీనా కుజసిన్స్కా పంచుకున్న అనుభవాలలో ఇది ప్రత్యేకంగా తెరపైకి వచ్చింది. సదస్సులో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మహారాష్ట్ర రైల్వే పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రద్న్య సరవాడే మరియు సెంట్రల్ రైల్వే ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, శ్రీ అజోయ్ సదానీ ఆర్‌పిఎఫ్ సహకారంతో రాష్ట్ర పోలీసులు అధికారిక భద్రతా యంత్రాంగానికి మరియు పౌర వాతావరణానికి అనుగుణంగా పరిష్కారాలను ఎలా అభివృద్ధి చేశారో వివరించారు. ముంబై వంటి జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతంలో సురక్షితమైన ప్రయాణానికి అవసరమైన పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ ప్రయాణీకులను మధ్యలో ఉంచడం ద్వారా వారు మానవత్వ పోలీసింగ్‌కు పిలుపునిచ్చారు. ఫ్రాన్స్ నుండి శ్రీ .విన్సెంట్ రోక్, బెల్జియం నుండి మిస్ డెల్ఫిన్ బీట్స్, సెనెగల్ నుండి మిస్టర్ సంబా ఎన్‌డైయే, మిస్ యసినె సార్, సౌది అరెబియా నుండి అబ్దుల్లా ఆల్టోబి, కెనడా నుండి శ్రీ పీటర్ లామ్‌బ్రినకొస్ వర్చువల్‌గా పాల్గొని చాలా ఉపయోగకరమైన ప్రదర్శనలు చేసారు.

''విజన్ 2030'' థీమ్‌తో మధ్యాహ్నం సెషన్‌లో భారతదేశంలోని సీనియర్ పోలీసు అధికారులు భవిష్యత్ భద్రతా సవాళ్లపై ఉత్తేజకరమైన చర్చకు నాయకత్వం వహించారు. ఆర్‌పిఎఫ్ మాజీ డైరెక్టర్ జనరల్ శ్రీ.అరుణ్ కుమార్, క్యాబినెట్ సెక్రటేరియట్ మాజీ సెక్రటరీ (సెక్యూరిటీ) శ్రీ వివిఎస్‌కె కౌముది, నేషన్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ అదనపు సెక్రెటరీ శ్రీ ఎస్‌ఎం సహాయ్ ఈ సవాళ్ల గురించి చర్చించారు. నేరాలు మరియు ముప్పు అవగాహనలపై అభివృద్ధి చెందుతున్న నమూనాలను అంచనా వేయడానికి ప్రిడిక్టివ్ మెకానిజమ్‌లను కలుపుకొని ఒక బలమైన రైల్వే భద్రతా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు. సైబర్ సెక్యూరిటీ, హై-స్పీడ్ రైల్ భద్రత, అంతర్జాతీయ నేరాలు మరియు ఉగ్రవాదం వంటి ఉద్భవిస్తున్నసవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి అంతర్జాతీయ సహకారం కోసం ఈ సంస్థల నుండి ఎక్కువ ఒత్తిడి అవసరమని హాజరైనవారు గుర్తించారు. విదేశీ ప్రతినిధులు మరియు సీనియర్ భారతీయ అధికారులు వారు ఎదుర్కొంటున్న సాధారణ రైల్వే భద్రతా సవాళ్లపై దృక్కోణాలు మరియు ఆలోచనలను పంచుకోవడానికి ఆరు గ్రూపులుగా విభజించబడినందున భోజన సమయంలో ఇటువంటి చర్చలు కొనసాగాయి.

యుఐసి (యూనియన్ ఇంటర్నేషనల్ డెస్ కెమిన్స్) లేదా ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ 1922లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయం ప్యారిస్‌లో ఉంది. ఇది రైలు రవాణా పరిశోధన, అభివృద్ధి ఉ ప్రమోషన్‌కు రైల్వే రంగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచవ్యాప్త ప్రొఫెషనల్ అసోసియేషన్. ప్రాంతీయ/ప్రపంచవ్యాప్త సమస్యలపై రైల్వేల స్థానం రూపొందించబడిన యుఐసి వర్కింగ్ గ్రూప్‌లు మరియు అసెంబ్లీలలో క్రియాశీలక పాత్ర పోషించడానికి సభ్యులు ఆహ్వానించబడ్డారు. వర్కింగ్ గ్రూపులలో చురుగ్గా పాల్గొనడం అనేది ప్రపంచవ్యాప్త స్థాయిలో సమన్వయంతో రైల్వే రంగ అభిప్రాయాలను తెలియజేయడానికి మరియు ప్రయోజనం పొందేందుకు ఇది ఒక ప్రత్యేక అవకాశం. యుఐసి సెక్యూరిటీ ప్లాట్‌ఫారమ్ వ్యక్తులు, ఆస్తి మరియు ఇన్‌స్టాలేషన్‌ల భద్రతకు సంబంధించిన విషయాలలో ప్రపంచ రైల్వే రంగం తరపున విశ్లేషణ మరియు విధాన స్థానాలను అభివృద్ధి చేయడానికి మరియు రూపొందించడానికి అధికారం కలిగి ఉంది.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ గురించి:

ఆర్‌పిఎఫ్ భారతదేశంలో రైల్వే భద్రత రంగంలో ప్రధాన భద్రత మరియు చట్టాన్ని అమలు చేసే సంస్థ. 1957లో ఫెడరల్ ఫోర్స్‌గా ఏర్పాటైన ఆర్‌పిఎఫ్ రైల్వే ఆస్తి, ప్రయాణీకులు మరియు ప్రయాణీకుల జోన్‌ల భద్రతకు బాధ్యత వహిస్తుంది. ఆర్‌పిఎఫ్ సిబ్బంది దేశానికి సేవ చేస్తారు మరియు "సేవా హిసంకల్ప్"- "సేవ చేయడానికి ఒక వాగ్దానం" అనే ట్యాగ్‌లైన్‌తో విధులు నిర్వహిస్తారు.ఆర్‌పిఎఫ్ ఇప్పుడు రైల్వే, దాని వినియోగదారులు మరియు దాని వాటాదారుల డైనమిక్ భద్రతా అవసరాలకు పూర్తిగా దూరంగా ఉంది. సాధారణ అవసరాలకు సరిపోయే వినూత్న పరిష్కారాలను కూడా ఆర్‌పిఎఫ్ అమలు చేస్తోంది.ఆర్‌పిఎఫ్ దాని ర్యాంక్‌లలో అత్యధిక మహిళల వాటాతో భారతదేశ సమాఖ్య శక్తిగా ప్రత్యేకతను కలిగి ఉంది.ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ శ్రీ సంజయ్ చందర్, జూలై 2022 నుండి జూలై 2024 వరకు అంతర్జాతీయ యుఐసి సెక్యూరిటీ ప్లాట్‌ఫారమ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# గ్రేడ్-1 అడ్మిషన్ వయస్సును 6+ సంవత్సరాలకు సమలేఖనం చేయాలి

## -ఆదేశించిన విద్యా మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:జాతీయ విద్యా విధానం 2020 దేశానికి జాతీయ ప్రాధాన్యతగా 'పునాది దశలో' పిల్లల అభ్యాసాన్ని బలోపేతం చేయాలని సిఫార్సు చేసింది. పునాది దశలో పిల్లలందరికీ (3 నుండి 8 సంవత్సరాల మధ్య) 5 సంవత్సరాల అభ్యాస అవకాశాలను కలిగి ఉంటుంది. ఇందులో 3 సంవత్సరాల ప్రీ-స్కూల్ విద్య మరియు 2 సంవత్సరాల ప్రారంభ ప్రైమరీ గ్రేడ్-ఎ మరియు గ్రేడ్-ఎఎ ఉన్నాయి. ఈ విధానం ప్రీ-స్కూల్ నుండి గ్రేడ్-ఎఎ వరకు పిల్లలకు అవాంతరాలు లేని అభ్యాసాన్ని మరియు అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. అంగన్‌వాడీలు లేదా ప్రభుత్వ/ప్రభుత్వ-సహాయం పొందిన, ప్రైవేట్ మరియు ఎన్‌జీఓ ఆధ్వర్యంలో నడిచే ప్రీస్కూల్ సెంటర్‌లలో చదువుతున్న పిల్లలందరికీ మూడు సంవత్సరాల నాణ్యమైన ప్రీస్కూల్ విద్యను అందించడం నిర్ధారించడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది.అంతేకాకుండా పునాది దశలో ఉన్న అతి ముఖ్యమైన అంశం వయస్సు మరియు అభివృద్ధికి తగిన పాఠ్యాంశాలు మరియు బోధనా విధానంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన అర్హతగల ఉపాధ్యాయుల లభ్యత కలిగి ఉండటం. ఫౌండేషన్ స్టేజ్ (ఎన్‌సిఎఫ్-ఎఫ్ఎస్) కోసం నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ కూడా ఇటీవల 20.10 .2022న ప్రారంభించబడింది.

ఈ దృక్పథాన్ని నెరవేర్చడానికి పాఠశాల విద్య ఉ అక్షరాస్యత శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ డి.ఓ. లెటర్ 22-7/2021-ఈఈ. 19/ఐఎస్. 13 తేదీ 09.02.2023న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేషన్‌లకు వారి వయస్సును పాలసీతో అడ్మిషన్ చేయడానికి మరియు గ్రేడ్-1కి అడ్మిషన్ అందించడానికి 6+ సంవత్సరాలు ఉండాలన్న ఆదేశాలను పునరుద్ఘాటించింది.

రాష్ట్రాలు తమ రాష్ట్రం మరియు యుటిలో రెండేళ్ల డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎస్ఈ) కోర్సు రూపకల్పన మరియు అమలు ప్రక్రియను ప్రారంభించాలని కూడా సూచించబడింది. ఈ కోర్సును స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఈఆర్‌టి) రూపొందించి ఎన్‌సిఈఆర్‌టిల పర్యవేక్షణ మరియు హోల్‌లో డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉ ట్రైనింగ్ (డైట్స్) ద్వారా అమలు చేయాలని భావిస్తున్నారు.

# భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవం

కరీంనగర్ ఫిబ్రవరి 23(ఎక్స్ ప్రెస్ న్యూస్): నిరాదరణకు గురైన ఆలయాల పునరుద్ధణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రేకుర్తిలో నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవం తీసుకువస్తామని వెల్లడించారు.

ఈ నెల 24న స్వామి వారి ఆలయానికి గోపుర గడప నిర్మాణం చేపడుతున్నామన్నారు.

నెలన్నర రోజుల్లోగా పనులు పూర్తి చేసి స్వామి వారి దర్శనానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే యాదగిరిగుట్టను సౌత్ ఇండియాలోనే గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దామని తెలిపారు

. కొండగట్టు ఆలయాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ రేకుర్తిలోని గుట్ట పై స్వయంభువుగా వెలిసిన లక్ష్మినరసింహ స్వామివారి ఆలయాన్ని గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వెయ్యి సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతంలో స్వామి వారు శంఖు ,సుదర్శన చక్రాలతో స్వయంభువుగా వెలిసిన మహిమాన్వితమైన ఆలయమన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు రూ. 20 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆలయాన్ని నిర్మించామన్నారు. మంత్రి వెంట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వంద మంది మోదీ, షాలు వచ్చినా..

## -2024 ఎన్నికలపై ఖర్గే కీలక వ్యాఖ్యలు..

హైదేరాబాద్ ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);'2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వస్తుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరి పోరు చేయట్లేదు. ఇందుకోసం మా పార్టీ ఇతర పార్టీలతో చర్చలు జరుపుతోంది. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం లేకుండా పోతుంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దింపడమే లక్ష్యం. విపక్ష కూటమికి కాంగ్రెస్ పార్టీ నేతృత్వం వహిస్తుంది. మోదీ, అమిత్‌షా వంటి వారు వంద మంది వచ్చినా కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు' అని మల్లికార్జున ఖర్గే అన్నారు."దేశాన్ని ఎదుర్కొనే ఏకైక వ్యక్తిని నేనే.. ఇతర వ్యక్తులెవరూ నన్ను తాకలేరు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేపదే చెప్పుకుంటున్నారు. ప్రజాస్వామ్యవాది ఎవరూ అలా మాట్లాడరు. మోదీజీ.. మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారని గుర్తించుకోండి. మీరు నియంత కాదు. ప్రజలచేత ఎన్నుకోబడిన వారు. ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారు' అని నాగాలాండ్ లో జరిగిన ఎన్నికల ర్యాలీ లో మాట్లాడుతూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.

# పోలీస్ శాఖ మొత్తం ఇమేజ్ స్టేషన్లలోని రిసెప్షన్ ఆఫీసర్‌పై ఆధారపడి ఉంటుంది-డీజీపీ అంజనీ కుమార్



హైదరాబాద్ ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పోలీస్ శాఖ మొత్తం ఇమేజ్ పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్ ఆఫీసర్ పై ఆధారపడి ఉన్నందున, పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటీషనర్ల సమస్యలను ఓపికతో విని వారికి తగు న్యాయం లభిస్తుందన్ననమ్మకాన్ని రిసెప్షన్ ఆఫీసర్ లు కల్పించాలని డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ ఆఫీసర్ స్టాఫ్ ఫంక్షనల్ వర్టికల్స్ పై నేడు మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని 736 మంది రిసెప్షన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ కార్యాలయం నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్ లో సీఐడీ అడిషనల్ డీజీ మహేష్ భగవత్,అడిషనల్ ఎన్.వి సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఏకరూప పోలీస్ సేవలు అందించడం ద్వారా, ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ అందించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయనే ఉద్దేశ్యంతో మొత్తం 17 ఫంక్షనల్ వర్టికల్స్ ప్రవేశ పెట్టమని తెలిపారు. ఈ 17 వర్టికల్స్ లో మొట్ట మొదటిదైన రిసెప్షన్ ఆఫీసర్ వర్టికల్ అత్యంత కీలకమని అన్నారు.

# శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రారంభోపన్యాసంతో రెండవ జి 20 ఆర్థిక, సెంట్రల్ బ్యాంక్ డిప్యూటీల (ఎఫ్ సీ బి డి) సమావేశం




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:జి 20 ఎఫ్ఎంసిబిజి సమావేశానికి సన్నాహకంగా ఈ రెండవ జి 20 ఆర్థిక, సెంట్రల్ బ్యాంక్ డిప్యూటీల (ఎఫ్ సీ బి డి) సమావేశం జరిగింది. దీనికి శ్రీ అజయ్ సేథ్, ఆర్ బి ఐ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ మైఖేల్ డి పాత్రా సహ అధ్యక్షత వహించారు.

జీ20 ప్రక్రియలో ఫైనాన్స్ ట్రాక్ కీలకమైందని, ప్రపంచ ఆర్థిక చర్చలు, విధాన సమన్వయానికి సమర్థవంతమైన వేదికను అందిస్తుందని కేంద్ర సమాచార ,ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ తమ ప్రసంగం లో పేర్కొన్నారు..

డెవలప్ మెంట్ ఫైనాన్స్ అండ్ గ్లోబల్ ఫైనాన్షియల్ సేఫ్టీ నెట్, ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ , ఇతర ఆర్థిక రంగ అంశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఫైనాన్సింగ్, సస్టైనబుల్ ఫైనాన్స్, గ్లోబల్ హెల్త్ ఫైనాన్సింగ్ , ఇంటర్నేషనల్ టాక్సేషన్ సహా గ్లోబల్ ఎకనామిక్ అవుట్ లుక్, సవాళ్లు, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ మొదలైనవి ఫైనాన్స్ ట్రాక్ లోని ప్రధాన వర్క్ స్ట్రీమ్ లు.

2022 నవంబరులో, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో నుండి జి 20 అధ్యక్ష పదవిని అందుకున్నప్పుడు అది దేశానికి గర్వకారణమైన క్షణం. ఇంకా జి 20 విభేదాల పరిష్కారం, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలపై ఏకాభిప్రాయాన్ని సాధించడం దిశగా పని చేయాల్సి రావడం ఒక గొప్ప బాధ్యత.

శ్రీ అనురాగ్ ఠాకూర్ తన ప్రారంభ ప్రసంగంలో, మన ఒకే భూమిని స్పష్టపరచడం, మన ఒకే కుటుంబంలో సామరస్యాన్ని సృష్టించడం, మన ఒకే భవిష్యత్తు కోసం ఆశను కల్పించడం భారతదేశ జి20 అధ్యక్ష బాధ్యత ప్రాముఖ్యత , ప్రాధాన్యతగా స్పష్టం చేశారు. ''ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సహకార ప్రయత్నాలకు భారతదేశం ఇచ్చే ప్రాముఖ్యతను ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తుంది. కొవిడ్-19 మహమ్మారి, ఆహార, ఇంధన అభద్రత, విస్తృత ఆధారిత ద్రవ్యోల్బణం, పెరిగిన రుణ బలహీనతలు, క్షీణిస్తున్న వాతావరణ మార్పులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాలను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభాలన్నింటి ప్రభావం ప్రపంచంలోని కీలక అభివృద్ధి ప్రాధాన్యాలపై పురోగతిని వెనక్కు నెట్టగలదు. కేంద్రీకృత చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ సవాళ్లకు ఆచరణాత్మక అంతర్జాతీయ పరిష్కారాలను కనుగొనడంలో జి 20 గణనీయమైన సహకారాన్ని అందించగలదని, భారత ప్రెసిడెన్సీ దీనిని చురుకుగా సులభతరం చేయడానికి ప్రయత్నిస్తుందని" శ్రీ ఠాకూర్ అన్నారు.

ఈ లక్ష్యాన్ని నెరవేర్చడానికి, 2023 లో జి 20 ఫైనాన్స్ ట్రాక్ చర్చలలో 21 వ శతాబ్ది భాగస్వామ్య ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి బహుళపక్ష అభివృద్ధి బ్యాంకులను (ఎండిబి) బలోపేతం చేయడం, 'రేపటి నగరాలకు' నిధులు సమకూర్చడం, ఆర్థిక సమ్మిళితం, ఉత్పాదకత లాభాల కోసం డిజిటల్ పబ్లిక్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను ఉపయోగించడం, అంతర్జాతీయ పన్నుల అజెండాను ముందుకు తీసుకెళ్లడం వంటివి ఉంటాయని శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు.

2023 ఫిబ్రవరి 24, 25 తేదీల్లో జరిగే సమావేశంలో జి20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు ఆమోదించే ప్రకటనను ఈ డిప్యూటీల సమావేశం ఖరారు చేస్తుంది. ఈ ప్రకటన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అత్యంత ముఖ్యమైన సమస్యలపై జి 20 సమిష్టి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. పెద్ద అంతర్జాతీయ సమాజాన్ని ప్రధాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థల ఆర్థిక మంత్రులు ,సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లతో నేరుగా అనుసంధానిస్తుంది. కీలకమైన ప్రపంచ సమస్యలకు సమన్వయ పరిష్కారాలపై జి 20 దేశాల మధ్య ఏకాభిప్రాయం ప్రస్తుత మందగమనం నుండి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడానికి , వృద్ధి , సౌభాగ్యానికి కొత్త అవకాశాలను సృష్టించడానికి సహాయపడుతుందని ఈ ప్రకటన సామాన్యుడికి భరోసా ఇవ్వగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చూడాల్సిన బాధ్యత విధాన నిర్ణేతలదే. సంక్షోభ సమయాల్లో ఏకాభిప్రాయం సాధించడంలో జీ-20 తన సత్తాను పదేపదే నిరూపించుకుంది.రాబోయే గణనీయమైన ప్రమాదాలను అంచనా వేయడం, నిరోధించడం ,సిద్ధం చేయడంలో మన సామర్థ్యంలోనే విజయం ఉందని భారత ప్రెసిడెన్సీ విశ్వసిస్తుంది. ఇది సమ్మిళిత, ద్విగుణీకృత బహుళపక్షవాదానికి పిలుపునిస్తుంది.శ్రీ అనురాగ్ ఠాకూర్ తన ముగింపు ప్రసంగంలో, బహుళపక్ష స్ఫూర్తిని ఆకాంక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. వివాదాస్పద అంశాలు ఉన్నాయని, దేశాలు తమ దేశీయ ఆకాంక్షలను సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
డా. మాడభూషి రంగాచార్య స్మారక సంఘం

ఆహ్వానం

డా. మాడభూషి రంగాచార్య
కథాపురస్కారాల ప్రదానోత్సవసభ

సభాధ్యక్షుడు. శ్రీ డి.చంద్రశేఖరరెడ్డి
ముఖ్య అతిథి. శ్రీ విహారి

2020 సం.కి ఎండ్లూరి మానస "మిళింద"
పుస్తకం పరిచయం - శ్రీ వెంకటాద్రి శిలపాక

2021 సం.కి శ్రీ ఎమ్వీ రామిరెడ్డి -"స్పర్శవేది"
పుస్తక పరిచయం - శ్రీ బీరం సుందరరావు

2022 సం.కి శ్రీ ఎ.ఎమ్.అయోధ్యారెడ్డి "అక్కన్న పేట రైల్వేస్టేషన్"
పుస్తక పరిచయం - శ్రీ సిద్దెంకి యాదగిరి

ఆవిష్కరణ
నేటి కాలపు మేటి కథకులు - 1, 2, 3 సంపుటాలు
పురస్కారం పొందిన పుస్తకాల పరిచయ వ్యాస సంపుటి

వేదిక రవీంద్రభారతి మినీ హాల్
ఫిబ్రవరి 25వ తేది సాయంత్రం 5.గం. కు

నిర్వాహకులు
శ్రీమతి మాడభూషి లలితాదేవి

# హైదరాబాద్‌లో మండుటెండలు..

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఎండ భగభగలకు భాగ్యనగరం వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం గత మూడేండ్లలో ఎన్నడూ లేనంతగా ఫిబ్రవరి నెలలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల కంటే అధికంగా నమోదు అవుతున్నాయి. అయితే రాబోయే రోజుల్లోనూ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం అధికారులు హెచ్చరించారు.

వాతావరణ శాఖ ప్రకారం.. 2022, ఫిబ్రవరి 23వ తేదీన హైదరాబాద్‌లో అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 2020, ఫిబ్రవరిలో 34.7, 2021, ఫిబ్రవరి లో 36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఈ ఏడాది ఇప్పటికే 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, దాదాపు మూడు సార్లు 36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# జగన్ ప్రభుత్వంలో ప్రచారం ఎక్కువ..పని తక్కువ

## -బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు

విజయవాడ ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రచారం ఎక్కువ... పని తక్కువని ఎద్దేవా చేశారు. పేదలకు చేసిందేమీ లేకపోయినా అన్ని చేస్తున్నట్లు చెబుతున్నారని విమర్శించారు. కులాల ఆధారంగా కార్పొరేషన్‌లు, చైర్మన్‌లను పెట్టారని... నిధులు ఇవ్వడం మరిచారని ఆరోపించారు. పేదలను ఉద్ధరించినట్లుగా ఎలా చెబుతారని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా సీఎం జగన్ సొంత అవసరాలకు మళ్లించారని సూర్యనారాయణ రాజు విమర్శించారు. మహాశివరాత్రి రోజు శివుడిని అవమానించేలా పోస్ట్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ అభ్యంతరం చెబితే... మంత్రులు సమర్థించుకుంటూ మాట్లాడారని మండిపడ్డారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం ఇదని.. ప్రభుత్వం వైఫల్యాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఉద్యోగస్తులు ఆవేదన చెబితే చర్యలు అంటున్నారని అన్నారు. ప్రజలు, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కుల, మతాల వారీగా విభజించి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని, నిరుద్యోగ భృతి నేటికీ ఇవ్వడం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, మడమ తప్పి మోసం చేశారని సూర్యనారాయణ రాజు విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించి... నిరసన తెలిపితే అరెస్టు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. పేదల బియ్యం దోచుకుని విదేశాలకు తరలిస్తున్నారని, వైసీపీ నాయకులు అటవీ శాఖ భూములను దోచుకున్నారని ఆరోపించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడుతున్నారని, భయపెట్టి, బెదిరించి గెలవాలని చూస్తున్నారని అన్నారు. గురువారం బీజేపీ తరపున ఎమ్మెల్సీ మాధవ్ నామినేషన్ వేస్తారన్నారు. బీజేపీ ఎమ్మెల్సీలను గెలిపించాలని కోరుతున్నామన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి పాలద్రోలాలని.. కుటుంబ పార్టీల పెత్తనాన్ని తరమి కొట్టాలని పిలుపి చ్చారు. బీజేపీ, జనసేన పార్టీలను ఆదరించాలన్నారు. నీతివంతమైన పాలనకు నిదర్శనంగా పని చేసి చూపిస్తామని సూర్యనారాయణ రాజు వ్యాఖ్యానించారు.

# శ్రీవాణి టిక్కెట్ల జారీలో ఎయిర్‌పోర్టు అధికారి చేతివాటం

తిరుపతి ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: శ్రీవాణి టిక్కెట్ల జారీలో తిరుపతి ఎయిర్‌పోర్టు అధికారి చేతివాటం ప్రదర్శించాడు. బోర్డింగ్ పాస్ ఉన్న ప్రయాణికులకు టీటీడీ శ్రీవాణి టిక్కెట్లు ఇస్తోంది. నకిలీ పాసులతో ఐదుగురికి ఎయిర్‌పోర్ట్ అధికారి టిక్కెట్లు ఇప్పించాడు. అయితే టీటీడీ విజిలెన్స్ సోదాల్లో నకిలీ బోర్డింగ్ పాసుల వ్యవహారం బయటపడింది. శ్రీవాణి టిక్కెట్ల కరెంటు బుకింగ్ ను టీటీడీ పునఃప్రారంభించింది. తిరుపతి లో ఆఫ్‌లైన్‌లో కేటాయిస్తున్న టిక్కెట్లు బ్లాక్ మార్కెటింగ్ అవుతుండడంతో గతేడాది డిసెంబర్ 29 నుంచి కరెంటు బుకింగ్ కౌంటర్‌ను టీటీడీ మూసివేసిన విషయం తెలిసిందే. అయితే భక్తుల నుంచి వస్తున్న విజ్ఞాపనలు మేరకు తిరిగి తిరుమలలో ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టిక్కెట్లు కేటాయింపుని ప్రారంభించింది. కాగా... టిక్కెట్ల కోటాను టీటీడీ భారీగా కుదించింది. గతంలో నిత్యం రెండున్నర వేల టిక్కెట్లను జారీ చేయగా.. ప్రస్తుతం రోజుకు రూ.150 టిక్కెట్లకు మాత్రమే పరిమితం చేసింది. మార్చి 1 నుంచి రోజూ 400 టిక్కెట్లను జారీ చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులో ప్రస్తుతం నిత్యం 250 టిక్కెట్లను కేటాయిస్తుండగా.. నేటి నుంచి వాటిని 100 టికెట్లకు మాత్రమే కుదిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# రైతుబంధుకు నిధుల కొరత

## -11 ఎకరాలలోపు వారికి మాత్రమే జమ

హైదరాబాద్ ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేసీఆర్ కు గత అసెంబ్లీ ఎన్నికల వేళ ఓట్లు కురిపించిన పథకం ఏదైనా ఉందంటే అది 'రైతుబంధు' అని చెప్పొచ్చు. అలాంటి అద్భుత పథకానికి ఇప్పుడు నిధుల కొరత వెంటాడుతోంది. అందుకే రైతుబంధు డబ్బుల పంపిణీలో భూస్వాములకు కోత విధిస్తూ కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 11 ఎకరాలలోపు వారికి మాత్రమే జమ చేయనున్నట్టు ప్రకటించాడు.'రబీ' సీజన్ కు సంబంధించిన రైతు బంధు సాయం రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో అందలేదు. 11 ఎకరాల కన్నా ఎక్కువున్న వారి ఖాతాలో ఇంకా డబ్బులు జమ కాలేదు. అసలు సాయం అందుతుందో లేదోనన్న ఆందోళన అన్నదాతల్లో నెలకొంది.అయితే 11 ఎకరాలు ఉంటే భూస్వాములే అని.. వారికి రైతు బంధు అవసరం లేదని కేసీఆర్ భావిస్తున్నారు. మోడీ సర్కార్ కేవలం 5 ఎకరాల లోపు వారికి మాత్రమే వేస్తోంది. ఈ క్రమంలోనే కేసీఆర్ కూడా 11 ఎకరాల లోపు వారికి ఇవ్వాలని డిసైడ్ అయినట్టు తెలుస్తోంది.ప్రతీసారి రైతు బంధు పడి ఈసారి బూస్వాములకు పడకపోవడంతో ఆఫీసర్లకు ఫోన్లు చేసి ఆరా తీస్తున్నారు. కొన్ని చోట్ల అయితే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నట్టు తెలిసింది.అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేక రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టేసింది. సాంకేతిక సమస్యలంటూ కాలయాపన చేస్తోంది. దీంతో వస్తాయో రావేమోనని అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధులను రైతులు నిలదీస్తున్నారు.

# మళ్లీ అసెంబ్లీకి రాను, మాట్లాడను...

## – యడియూరప్ప ఫేర్‌వెల్ స్పీచ్..!

బెంగళూరు ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దశాబ్దాలుగా కర్ణాటక అసెంబ్లీ సభ్యుడిగా, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, బీజేపీ స్ట్రాంగ్‌మన్‌గా పేరు తెచ్చుకున్న బీఎస్ యడియూరప్ప బుధవారంనాడు అసెంబ్లీలో 'ఫేర్‌వెల్' ప్రసంగం చేశారు. తన చివరి శ్వాస వరకూ పార్టీ పటిష్టత కోసం, పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. 79 ఏళ్ల యడియరూప్ప ఎన్నికల్లో పోటీ నుంచి రిటైర్ అవుతున్నట్టు ఇటీవల ప్రకటించారు. పోటీ నుంచి తాను రిటైర్ అయినప్పటికీ ఇంట్లో కూర్చునేది లేదని, అసెంబ్లీ సమావేశాల తర్వాత తాను రాష్ట్రంలో పర్యటించి పార్టీ తరఫున పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం సాగిస్తానని అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.రాష్ట్ర బడ్జెట్‌పై సభలో చర్చ జరుగుతుండగా యడియూరప్ప మధ్యలో కలగజేసుకుంటూ, ఇదే బహుశా అసెంబ్లీ తన చివరి ప్రసంగమని చెప్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు దృఢ సంకల్పంతో ప్రజల ముందుకు వెళ్లి, ఓట్లు అడగాలని సూచించారు. బీజేపీ స్పష్టమైన మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు."ఈ ఎన్నికల తర్వాత ఐదేళ్లకు వచ్చే ఎన్నికల్లో కూడా భగవంతుడు నాకు శక్తినిస్తే బీజేపీని గెలిపించేందుకు నా శక్తియుక్తులన్నీ ధారపోస్తాను. నేను ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పిన విషయం మీకందరికీ (సభ్యులు) తెలుసు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ నాకు ఇచ్చిన గౌరవం, పొజిషన్ జీవితాంతం మరిచిపోను. బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు తుదిశ్వాస వరకూ పోరాటం చేస్తాననడంలో ఎంతమాత్రం సందేహం లేదు. బీజేపీ ఎమ్మెల్యేలకు కూడా నేను ఒకటే చెప్పదలచుకున్నాను. పట్టుదలగా ఎన్నికలకు సిద్ధం కండి. అవతలి వైపు వాళ్లు (విపక్షాలు) కూడా మనతో కలిసి వస్తారు. మీరు కాన్ఫిడెంట్‌గా ఉంటే, వారిని కూడా కలుపుకొని బీజేపీని తిరిగి స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి తీసుకువద్దాం" అని అన్నారు. ఒకరకంగా ఇది తన ఫేర్‌వెల్ అని, దీని తర్వాత అసెంబ్లీకి రావడం కానీ, మాట్లాడటం కానీ ఉండదని చెప్పారు.

# మార్చి 15 కల్లా డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీకి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలలో పెండింగ్ పనులను పూర్తి చేసి వచ్చే మార్చి 15 కల్లా పంపిణీకి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ , ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, శాంతి నగర్, పెద్దూర్ లలో డబుల్ బెడ్ రూం ఇండ్లను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఆర్ అండ్ ఇవ శ్యామ్ సుందర్ , తహశీల్దార్ విజయ్ కుమార్, ఒవ భాస్కర్ తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

నందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రగుడు లో 72, శాంతి నగర్ లో 204, పెద్దూర్ లో 516 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టిన చోట బ్లాకుల వారీగా నిర్మాణాలు,మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించాలనీ మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

నిర్మాణాలు పూర్తయిన చోట విద్యుద్దీకరణ, సానిటరీ, డ్రైన్స్ నిర్మాణం, విద్యుత్, సీవరేజ్, సెప్టిక్ ట్యానీకుల నిర్మాణాలు, అంతర్గత రోడ్లలపై దృష్టి పెట్టి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి డబుల్ బెడ్ రూం కాలనీ లో ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడి కేంద్రం లకు అనువైన బిల్డింగ్ లను గుర్తించాలని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీకి వెళ్లే మార్గాలు, అంతర్గత రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాలన్నారు.

వివిధ శాఖల సమన్వయంతో మార్చ్ 15 కల్లా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

### ప్రతి వారం పురోగతిని క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించాలి - అదనపు కలెక్టర్ కు కలెక్టర్ సూచన

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో మౌలిక వసతుల పురోగతిని సమీక్షించేందుకు ప్రతివారం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ కు సూచించారు.

క్షేత్రస్థాయిలోనే పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిర్దేశిత సమయంలోగా అన్ని వసతులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు.

### మార్చి నెలాఖరులోగా గ్రౌండ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

అనంతరం జిల్లా కలెక్టర్ సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గ్రౌండ్ అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో కలిసి పరిశీలించారు. రూ. 2 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులలో వేగం పెంచి మార్చి నెలాఖరులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు.

గ్రౌండ్ కు వచ్చే అన్ని గేట్ల ప్రవేశ మార్గాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు.

క్రికెట్ ,కబడ్డీ, వాలీబాల్ కోర్టులను అభివృద్ధి చేయాలన్నారు.

రాత్రి వేళలో కూడా క్రీడలను సాధన చేసేందుకు వీలుగా నాలుగు వైపులా హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ ట్రాక్కును కూడా ఏర్పాటు చేస్తూ దానికి ఇరువైపులా అలంకరణ మొక్కలను నాటాలన్నారు.

గ్రౌండ్లో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్ బ్లాకులను నిర్మించాలనీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# ఎర్రం నాయుడికి టిడిపి శ్రేణులు ఎన నివాళి

తెనాలి, ఫిబ్రవరి 23 ప్రభ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వాణిని దేశవ్యాప్తంగా గుర్తించేట్టు పార్లమెంట్ లో బలమైన గొంతుక దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు అని టిడిపి నేతలు కొనియాడారు. గురువారం టిడిపి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి స్థానిక టిడిపి కార్యాలయంలోనిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుంటూరు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గిరి గణేష్, 17వ వార్డు కౌన్సిలర్ అన్నం పిన్నా రావు లు మాట్లాడుతూ ఎర్రం నాయుడు పార్టీకి, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు చేసిన సేవలనుకొనియాడారు.కార్యక్రమంలో పార్టీ నేతలు మొహమ్మద్ ఖుద్దూస్, గుమ్మడి ప్రసాద్ , కంచర్ల ఏడుకొండలు, మల్లవరపు విజయ్, గద్దేటి రాజా, కంచర్ల భూషణం, కటెవరం గిరి,కన్నయ్య, కుదరవల్లి శ్రీనివాసు,అన్నం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో అధికారులు ఎస్ హెచ్ఓలకు సహాయకారులుగా ఉండాలి

## -కరీంనగర్ సిపి సుబ్బరాయుడు




కరీంనగర్, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): వివిధ రకాల కేసుల పరిష్కారంలో పోలీస్ స్టేషన్లకు చెందిన పరిపాలన అధికారులు ఎస్ హెచ్ఓలకు సహాయకారులుగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు అన్నారు. కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పరిపాలన అధికారులుగా పనిచేస్తున్న పోలీసులు ఎస్ హెచ్ఓ లతో సమానమైన విధినిర్వహణ భాధ్యతలను నిర్వర్తించాలని చెప్పారు.

గురువారం నాడు కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో వివిధ పోలీస్ స్టేషన్లలో పరిపాలన అధికారులుగా (ఏఓ) పనిచేస్తున్న వివిధస్థాయిలకు చెందిన పోలీసులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎస్ హెచ్ఓ లు అందుబాటులో లేకున్నా దృష్టికి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను స్వీకరిస్తూ వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సత్వర స్పందన, వేగవంతంగా సేవలందించేందుకు వివిధ రకాల పనివిభాగాలు (వర్టికల్స్) ఏర్పాటులో భాగంగా ఈ పరిపాలన అధికారులు విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లలోని అన్ని విభాగాల పనితీరుపై అవగాహన కలిగిఉండాలని చెప్పారు. వేగవంతంగా పనిచేయడం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయనే విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. కాలానికనుగుణంగా సేవల్లోనూ వినూత్న ఒరవడితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. తమ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏదైనా నేరఛేదనకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే క్రైంబృందాలకు తమవంతు సహకారం అందించాలని తెలిపారు. నేరాల ఛేదనలో కీలకపాత్రపోషించే వారికి వెంటనే రివార్డులను అందజేస్తామని ప్రకటించారు. వివిధ విభాగాల పనితీరులో లోపాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్ళాలని సూచించారు. అంకితభావం, పరస్పర సహకారంతో ముందుకు సాగినట్లయితే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లక్ష్యసాధనలో సఫలీకృతం అవుతామని విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ప్రజలకు సత్వరం సేవలందించడం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేందుకు దోహదపడుతుందని చెప్పారు. ప్రజలకు రేయింబవళ్ళు సేవలందించేందుకు మానసికంగా, శారీరకంగా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 5ఎస్ కార్యక్రమం అమలుతీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ఆవరణను అహ్లాదకరంగా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలకు సుహృద్భావమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ నందికొండ నర్సింగరావు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర లా సెక్రెటరీ నర్సింగరావు కుటుంబ సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన లా సెక్రెటరీ నర్సింగరావును

స్థానిక సబ్ జడ్జి రవీందర్, మేజిస్ట్రేట్ ప్రతిక్ సిహాగ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

స్వామి వారి దర్శనంఅనంతరం నాగిరెడ్డి మండపములో అర్చకులులా సెక్రెటరీ నర్సింగరావుకు వేదోక్త ఆశీర్వచనం చేయగా,



ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ సంకేపల్లి పవన్, రవీందర్ రెడ్డి ఉన్నారు.

# త్వరలో రోడ్ల పైకి ఒలెక్ట్రా హైడ్రోజన్ బస్సులు.. ప్రజా రవాణాలో ఇదో మైలురాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 23: మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఓఇఎఒ) అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (రాఉఒ) మరో మైలురాయిని సొంతం చేసుకుంది. పర్యావరణహిత భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సిద్ధమైంది. రిలయన్స్ సంస్థ సాంకేతిక భాగస్వామ్యంతో ఒలెక్ట్రా హైడ్రోజన్ బస్సును రూపొందించింది. కార్బన్ రహిత ప్రజా రవాణా వల్ల వాతావరణ కాలుష్యం గణనీయంగా తగ్గుతుంది. డీజిల్, పెట్రోల్, సీఎన్జీతో నడిచే బస్సుల వల్ల కాలుష్యం పెరుగుతోంది. దీనికి పూర్తి భిన్నంగా ఒలెక్ట్రా హైడ్రోజన్ బస్సును రూపొందించింది. ఈ బస్సులో ఒకేసారి 400 కిలోమీటర్ల వరకూ ప్రయాణించడానికి వీలుపడుతుంది. పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రపంచ వ్యాప్తంగా తగ్గిపోతుండటం, వాటి ధరలు ఆకాశాన్ని తాకుతుండటం, వాటి ఉద్గారాలతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడటం వంటి భవిష్యత్ సవాళ్లకు అన్నింటికీ హైడ్రోజన్ బస్సు పెద్ద సమాధానంగా కనబడుతోంది.

# రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపికే అధికారం- ఎంపి అరవింద్

బోధన్, ఫిబ్రవరి 23: రాబోయే రోజులలో తెలంగాణలో అధికారం బిజెపిదేనని ఆ పార్టీ ఎంపి ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు..

నిజామాబాద్ జిల్లా బోధనలో కొనసాగుతున్న కేంద్రీయ విద్యాలయం పనులను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పరిశీలించారు. ముందుగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ శివాజీ విగ్రహాలకు ఎంపీ పూలమాలలు వేశారు. అనంతరం . అనంతరం బోధన్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మేడపాటి ప్రకాష్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో నాణ్యమైన వస్తువులను వాడుతున్నారని సకాలంలో భవన నిర్మాణ పనులు పూర్తిచేసి అద్దె అద్దె భవనంలో కొనసాగుతున్న కేంద్రీయ విద్యాలయాన్ని ఆధునిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కరోనా సమయంలో ప్రపంచాన్ని టీకాతో ఆదుకున్న ఘనత కేంద్రానిదేనని, 70 దేశాలకు కరోనా టీకా ను అందిచిన ఘనత ప్రధాని మోడీ కే దక్కిందని పేర్కొన్నారు.. 140 కోట్ల ప్రజలను ప్రధాని మోడీ అన్ని విధాలా ఆదుకుంటుంటుంటే సీఎం కెసిఆర్ మాత్రం తెలంగాణ ప్రజలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.. బి అర్ ఎస్ ప్రభుత్వం అంతా స్కాముల మయమంటూ విరుచుకుపడ్డారు.. 4 కోట్ల ప్రజలను 4 కుటుంబ సభ్యులు పాలిస్తున్నారని ఫైర్ అయ్యారు

# ఎమ్మెల్యే రమేష్ బాబుని కలిసిన జిల్లా సాంస్కృతిక కళాకారులు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబును జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య కళాకారులు గురువారం సంగీత నిలయం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన "శివార్చన" సాంస్కృతిక కార్యక్రమంలో శివసేవ నాటక ప్రదర్శనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు కళాకరులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి, సమాఖ్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, సమాఖ్య ప్రధానకార్యదర్శి వారాలదేవయ్య, ప్రచారకార్యదర్శి సోమినేనిబాలు, సాంస్కృతికకార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు అన్నాం పుహరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -హేల్ టాటా మని స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ఛైర్పర్సన్ కాకుమాను లూర్ధు జ్యోతి



హైదరాబాద్ ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పర్యావరణ పరి రక్షణలో బాగంగా హేల్ టాటా మని స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యం లో ఉప్పరపల్లి లో ఉన్న అంగన్ వాడి సెక్షన్.1 పరిధి లోని నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక పాప పుట్టిన రోజు సంద్భంగా 50 మంది చిక్కీలు (పప్పు చెక్కలు) చిన్న పిల్లలకు సంస్థ ఫౌండర్ ఛైర్పర్సన్ కాకుమాను లూర్ధు జ్యోతి పంచడం జరిగింది ఈ సందర్బంగా కాకుమాను లూర్ధు జ్యోతి మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. పర్యావరణం గూర్చి పిల్లలకు చిన్న తనం నుండే ఉద్భోదిన్చాల్ని అన్నారు అలాంటప్పుడే వారు బావితరాలకు వారదులుగా నిలువగాలరన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గుర్తు చేస్తూ చిన్న కృషి తో పెద్ద సాగు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలకు బట్టలు, 50 మంది నిరుపేద స్థితిలో ఉన్న చిన్న పిల్లలకు ట్రస్ట్ మెంబెర్స్ శేషు తో కలిసి ఛైర్పర్సన్ కాకుమాను లూర్ధు జ్యోతి ఈ స్వీట్స్ పంపిణి చేసారు.

# ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్మిక కర్షక ర్యాలీని జయప్రదం చేయండి

అమరావతి, ఫిబ్రవరి 23:ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్మిక కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం

వడ్డేశ్వరం ప్రజాసంఘాల కార్యాలయంలో రైతు సంఘం కౌలు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వై.కేశవరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ రంగానికి అప్పజెప్పేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చిందని ఈ చట్టాల రద్దుకై సంవత్సరం పైగా ఢిల్లీ సరిహద్దుల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేసి చారిత్రాత్మకమైన ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వము లొంగి నల్ల చట్టాలను రద్దు చేసిందని అన్నారు. రైతులకు ఇచ్చిన మద్దతుల చట్టం విద్యుత్ సంస్కరణల చట్టం తదితర వాగ్దానాలను తుంగలో తొక్కి దొడ్డి దారిన మరల ఈ చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని కావున రైతులందరూ కదలి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు రద్దు చేయాలని కేరళ తరహా రుణ విమోచన చట్టం తేవాలని రైతాంగం అప్పులు రద్దు చేయాలని అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ నిధులు పెంచాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని రాష్ట్ర విభజన హామీలు అమలు జరపాలని తదితర డిమాండ్స్ తో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.

# ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): ఆనాటి కాలంలోనే స్వచ్ఛత కొరకు పరితపించిన గొప్ప వ్యక్తి. సంత్ గాడ్గే బాబా 147వ జయంతిని పురస్కరించుకుని గురువారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో రజక సంఘం ఆధ్వర్యంలో గాడ్గే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రజక సంఘ నాయకులు మాట్లాడుతూ ఇప్పుడు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎన్నో ఏళ్ల క్రితమే సంత్ గాడ్గే ప్రారంభించాడని, గాడ్గే తన స్వంత రాష్ట్రమైన మహారాష్ట్ర వ్యాప్తంగా 150 పాఠశాలలు, ధర్మశాలలు, సేవా సంస్థలు స్థాపించారని, గ్రామాలు శుభ్రం చేయుటకు ప్రతి గ్రామంలో చీపురు దండును ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ దండులో పాల్గొన్న ఎందరో వ్యక్తులు రచయతలు గాను, పత్రికా సంపాదకులుగాను, రాజకీయ నాయకులుగాను ఎదిగారని అన్నారు. ఆయన భావాలకు లోనైన భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన్ను గురువుగా సంబోధించే వారని, జాతిపిత మహాత్మ గాంధీ సైతం ఆయన భావాలకు ముగ్ధుడై బాబాను కలిసి అంటరానితనాన్ని నిర్మూలించాలని కలిసి పిలుపునిచ్చారని అన్నారు. 1983లో సంత్ గాడ్గే బాబా మహారాజ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, కేంద్ర ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గుర్తుగా తపాలా స్టాంప్ ముద్రించ0దని, సంత్ బాబా జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్, నాయకులు ఎడవల్లి రాములు,



రాగళ్ల కరుణాకర్, లింగంపల్లి తిరుపతి, నెరేళ్ల నరేష్, లింగంపల్లి శ్రీకాంత్, నెరేళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.?? జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్, నాయకులు ఎడవల్లి రాములు, రాగళ్ల కరుణాకర్, లింగంపల్లి తిరుపతి, నెరేళ్ల నరేష్, లింగంపల్లి శ్రీకాంత్, నెరేళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులను లబ్దిదారులకు సకాలంలో పారదర్శకంగా అందించాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23: (నేటినిజం ప్రతినిధి): చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులను పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

గురువారం సిరిసిల్ల పట్టణం ప్రగతి నగర్ లోని చౌక ధరల దుకాణంను ఆజాదీ గా అమృత్ మహోత్సవ్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు పారదర్శక విధానంలో రేషన్ అందుతుందా, పంపిణీ పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో గ్రౌండ్ రియాలిటీ నీ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా దుకాణాల్లో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ–పాస్ యంత్రాలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారమే ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. అదేవిధంగా షాపులో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారనే వివరాలను అక్కడి అధికారులు, డీలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం క్వాలిటీ, అధీకృత డీలరే పంపిణీ చేస్తున్నారా అని పరిశీలించారు. ఒకే దేశం – ఒకే రేషన్ అమలును, పోర్టబిలిటీ నీ పరిశీలించారు.

లబ్ధిదారులందరికీ సకాలంలో రేషన్ బియ్యం పారదర్శక విధానంలో అందించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్వో జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ , డీలర్ సాగాల విజయ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ, ఫిబ్రవరి 23: తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కట్ పల్లి క్యాంపు కార్యాలయంలో కట్టంగూర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు వందమంది ఎమ్మెల్యే సమక్షంవలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎవరూ ఊహించని విధంగా అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో పెద్ది బాల నర్సింహా గౌడ్, ఐతగొని రాములు గౌడ్, గాదగోని సుజాత ఉప సర్పంచ్, చౌగొని లింగయ్య, పెద్ది బిక్షం, గోగు సైదులు, అంతటి రమేశ్, గుండు అంజయ్య కానుగు జానయ్య, అంతటి సతీశ్, చిత్తలూరి లక్ష్మి, కానుగు చంద్రమ్మ, ఆకుల కృష్ణ, గాదగోజు శేఖర్ తదితరులు ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.